ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కరీంనగర్

5

జిల్లా వార్తలు

గురువారం 1 ఆగస్టు 2024

శాంతి భద్రతలకు భంగం కలిగించేవారిపై

ఉక్కుపాదం



కొత్తపల్లి స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న సీపీ అభిషేక్ మొహంతి

- మూఠాలుగా ఏర్పడి బెదిరింపులకు పాల్పడితే రౌడీషీట్లు ఓపెన్ చేయాలి
- సీపీ అభిషేక్ మొహంతి

కరీంనగర్ క్రైం, జూలై 31 : ముఠాలుగా ఏర్పడి శాంతిభద్రతలకు భంగం కలిగించేవారిని గుర్తించి అటువంటి నేరప్రవృత్తి కలిగినవారిపై రౌడీషీట్లు తెరవాలని పోలీస్‌కమిషనర్ అభిషేక్ మొహంతి అన్నారు. బుధవారం కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను సీపీ తనిఖీ చేశారు. రాణాలోని పెండింగ్ కేసులపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీపీ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ కొత్తపల్లి స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో, వార్డుల్లో వీధిరౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచే వారిని గుర్తించాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యే నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతినెలా వారికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని, విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి పెట్టాలన్నారు. సైబర్ నేరాలబారిన పడకుండా ప్రజలలో అవగాహన పెంచాలన్నారు. గంజాయి, ఇసుక, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలను గుర్తించి ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ తనిఖీ, సమీక్షా సమావేశంలో కొత్తపల్లి ఎస్ఐ సాంబమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



గన్నేరువరంలో పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న సీపీ

- సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

గన్నేరువరం: పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిం చాలని సీపీ అభిషేక్ మొహంతి సిబ్బందికి సూచిం చారు. బుధవారం గన్నేరువరం పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని పెండింగ్ కేసులపై సమీక్ష చేపట్టారు. విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. గంజాయి, అక్రమ ఇసుక, పీడీఎస్ బియ్యం రవాణాను అరికట్టాలని సూచించారు. పెండింగ్ వారెంట్లను అమలు చేయాలని, తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హోల్స్‌గా గుర్తించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. నూతన చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ తాండ్ర నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పొలం బాట



రైతులకు కెపాసిటర్ల గురించి వివరిస్తున్న ఎస్ఈ గంగాధర్, విద్యుత్ అధికారులు

భగత్‌నగర్, జూలై 31: విద్యుత్ అధికారులు బుధవారం పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో విద్యుత్ శాఖ ఎస్ఈ వడ్లకొండ గంగాధర్‌తోపాటు విద్యుత్ అధికారులు పర్యటించారు. విద్యుత్ సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ బావులకు బోర్లకు కెపాసిటర్లు పెట్టడం వల్ల కలిగే ఉపయోగాలు వివరించారు. వనపర్తి శంకరయ్యకు చెందిన వ్యవసాయ బావికి కెపాసిటర్ బిగించి పరిశీలించారు. కెపాసిటర్ బిగించక ముందు తర్వాత రెండు ఏఎంపీఎస్ కరెంట్ తగ్గడంతోపాటు 20 వాట్స్ కరెంటు పెరిగిందన్నారు. దీని ద్వారా నీరు మోటార్ నుంచి ఎక్కువ స్పీడుతో వస్తుందన్నారు. కెపాసిటర్లు బిగించుకోవాలని విద్యుత్ ఆదాతోపాటు నీటి లభ్యత ఎక్కువ ఉంటుందన్నారు. రైతులు కెపాసిటర్లు కొన్న తర్వాత విద్యుత్ సిబ్బ ందికి తెలియజేస్తే పొలం వద్దకు వచ్చి బిగిస్తారన్నారు. కార్యక్ర మంలో డీఈ జంపాల రాజం, ఏడీఈ కొలుపుల రాజు, ఏఈ నరేష్ పాల్గొన్నారు.

ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

కరీంనగర్ జూలై 31 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం సత్ఫలితాలను ఇచ్చిందని జిల్లా చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ ధనలక్ష్మి(సీడబ్ల్యూసీ) ధనలక్ష్మి తెలిపారు. ఆమె బుధవారం విలేకరులతో మాట్లాడుతూ పలు ప్రభుత్వ శాఖల సహకారంతో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి జిల్లాలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించామన్నారు. ప్రతి టీంలో ఒక ఎస్ఐ, ఒక ఏఎస్ఐ, నలుగురు కానిస్టేబుళ్ళు, సమగ్ర బాలల పరిరక్షణ పథకం సిబ్బంది, ఛైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ప్రతినిధి, లేబర్ ఆఫీసర్లు సంయుక్తంగా నెల రోజులపాటు విస్తృతంగా తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో 22 బాలురు, మూడు బాలికలు మొత్తం 25 మంది పిల్లలను రెస్క్యూ చేశామన్నారు. రెస్క్యూ చేసిన పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చి 18 సంవత్సరాల లోపు పిల్లలు పని చేయడం చట్టరీత్యా నేరమని తెలియజేయశామన్నారు. పిల్లలను బంధువులతో, వారి తల్లిదండ్రులతో వారి స్వస్థలాలకు పంపించామన్నారు. నిర్మాణాలు, హోటళ్లు, దాబాలో, క్వారీలలో, దుకాణాల్లో పని చేస్తున్నారన్నారు. మొత్తం 25 మందిని కాపాడి ఇతర రాష్ట్రాల వారిని వారి ప్రాంతాలకు పంపించామని, మిగతా వారిని పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్‌లో ఎస్ఐ అన్వర్, హెడ్‌కానిస్టేబుల్ విజయసాగర్, పుష్పలత, గంగయ్య, నరసయ్య, కరీం, లేబర్ ఆఫీసర్స్ చక్రధర్‌రెడ్డి, నజీర్, రఫీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, సమగ్ర బాలల పరిరక్షణ పథకం అధికారులు శాంత, స్వప్న, కవిత, రమేశ్, జిల్లా ఛైల్డ్ హెల్ప్‌లైన్ 1098 టీం ప్రియాంక, సాయికిరణ్, మహేష్, అనూష పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రేండ్ల కళింగ శేఖర్, కె విజయ్‌కుమార్, రాధా, అర్చనరెడ్డి పాల్గొన్నారు.

నేతన్నలపై ప్రభుత్వానికి కనికరం లేదు



దీక్షలో సంఘీభావం తెలుపుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

గంగాధర, జూలై 31: నేతన్న లపై కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేదని, ఉపాధి చూపించకుండా మ గ్గాల కార్మికులను గోస పెడుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గర్షకుర్తి పవర్ లూమ్స్ కార్మికులు చేపడుతున్న దీక్ష శిబిరాన్ని ఆయన బుధవారం ఆయన కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనమిది నెలలు గడుస్తున్నా నేతన్నలకు ఉపాధి అవకాశాలు చూపెట్టలేనందుకు సిగ్గుపడాలన్నారు. గర్షకుర్తి పవర్ లూమ్స్ వస్త్ర పరిశ్రమను నమ్ముకుని ఎంతో మంది నేత కార్మికులు జీవనం కొనసాగిస్తు న్నారని తెలిపారు. ఆర్డర్లు లేక మరమగ్గాల కార్మికులు తీవ్రంగా ఇబ్బంది పడతున్నారన్నారు. నేతన్నల బతుకులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. గర్షకుర్తి వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం తక్షణం ఆర్డర్లు ఇచ్చి కార్మికులకు ఉపాధి కల్పించాలని, కార్మికుల సమస్య పరిష్కార మయ్యేవరకు బీజేపీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు వాసాల రమేష్, చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ శ్రవణ్, కోల అశోక్, వెంకటరమణారెడ్డి, చంద్రశేఖర్, రాజమల్లయ్య, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి..

కరీంనగర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంపై అధికారులు తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిల్లాకు 6,744 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 4913 ఇళ్లకు అగ్రిమెంటు జరిగిందని చెప్పారు. ఇంకా ప్రారంభించని ఇళ్ల పనులు చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. చివరి దశలో ఉన్న ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన చిన్న పనులు వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్‌యాదవ్, డీఆర్వో పవన్ కుమార్, కరీంనగర్, హుజూరాబాద్ ఆర్డీవోలు కె మహేశ్వర్, రమేష్‌బాబు, హౌసింగ్ ఎస్ఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యారంగానికి బడ్జెట్‌లో 20 శాతం నిధులు కేటాయించాలి



నిరసన తెలుపుతున్న తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లాశాఖ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

కరీంనగర్ టౌన్, జూలై 31: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 15 నుంచి 20శాతం నిధులు కేటాయించాలని తెలం గాణ విద్యా పరిరక్షణ కమిటీ (టీసెక్) డిమాండ్ చేసింది. బుధవారం నగరం లోని తెలంగాణ చౌక్‌లో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అరకొరగా 7.31 శాతం నిధులు కేటాయించిందని ఆరో పిస్తూ టీసెక్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్య క్షుడు వి రాజిరెడ్డి మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో విద్యకు 20శాతం నిధులు కేటాయిస్తామని, పాఠశాల స్థాయి నుంచి యూనివర్శిటీస్థాయి వరకు విద్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని పూర్తిగా విస్మరించి బడ్జెట్‌లో కేవలం 7.31 శాతం నిధులు కేటాయించారని విమర్శించారు. ప్రతి పాఠశాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని, సర్వీస్ వర్కర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. టీసెక్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయాల్సి ఉండగా అరకొర నిధులు కేటాయించి విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడం సరికాదని ఖండించారు.

తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ పూర్వ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు, డీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు ఎం రఘుశంకర్‌రెడ్డి మాట్లా డుతూ జీడీపీలో ఆరు శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 20 శాతం నిధులు కేటాయించాలని అనేక విద్యా కమిషన్లు సిఫారసు చేసినప్పటికీ ప్రభుత్వాలు ఆ మేరకు నిధులు కేటాయించడంలేదని విమర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశా లల పేరుతో కొన్ని పాఠశాలల్లో మరమ్మ తులు మాత్రమే చేశారని, అన్ని పాఠశాలల్లో చేయాల్సిన సివిల్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మం లో డీటీ ఎఫ్ నాయకులు కె నారాయణరెడ్డి, డి ఏసురెడ్డి, పోరెడ్డి దామోదర్‌రెడ్డి, తూముల తిరుపతి, ఎ శ్రీనివాస్, కె రాజ మౌళి, చకినాల రాంమోహన్, ఎ దామోదర్, టి తిరుపతి, బి రమేశ్, వి రాంకిరణ్, కేఎం మొహియొద్దీన్, మండలాల బాధ్యులు ఆర్ శంకర్, ఎస్ లక్ష్మారెడ్డి, జి వీరేశం, గుర్రం సంజీవరెడ్డి పాల్గొన్నారు.

చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరం

కరీంనగర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరమని, పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు తాగించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి అధికారులు, సీడీపీవోలు, మెడికల్ ఆఫీసర్లతో తల్లిపాల వారోత్సవాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నుంచి ఏడు వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తల్లిపాల ప్రాధాన్యంపై గ్రామగ్రామాన మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. చిన్నారులకు ఆరు నెలల వరకు తల్లిపాలు కచ్చితంగా తాగించాలని, ఆరు నెలల తర్వాత ఆహారం అదనంగా ఇవ్వాలని సూచించారు. శుక్రవారం గ్రామసభల నిర్వహణపై మహిళలతో కలిసి అంగన్వాడీ సెంటర్ల వారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, మెప్మా పీడీ రవీందర్ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి



ఎస్సీ డీడీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

భగత్‌నగర్, జూలై 31: సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నగరంలోని ఎస్సీ డీడీ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సంక్షేమ హాస్టళ్లలోని సమస్యలను పరిష్కరించాలన్నారు. చాలా వరకు హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయన్నారు. సుభాష్‌నగర్‌లోని గర్ల్స్, బాయ్స్ హాస్టళ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. నూతన భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. సుభాష్‌నగర్‌లోని హాస్టల్లోకి బయటి వ్యక్తులు గోడలు దూకి లోపలికి వస్తున్నారని, దీంతో విద్యార్థినులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్‌ను పెంచాలన్నారు. రాంనగర్‌లోని వసతి గృహంలో విద్యార్థులకు సరిపడా గదులులేవన్నారు. జిల్లాలో మూడు హాస్టళ్లు మంజూరైనట్లు పేర్కొన్నా ఇంత వరకు ప్రారంభించలేదన్నారు. వెంటనే వాటిని ప్రారంభించాలని, మరో మూడు హాస్టళ్లను అదనంగా మంజూరు చేయాలన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నాగుల శ్రీజ, కమిటీ నాయకులు రత్నం సురేష్, గట్టు ఆకాశ్, అంబాల సందేశ్, పొట్టల సుధీర్, త్రిష, నాయకులు అక్షయ్, సద్నిథ్‌కుమార్, సుస్మిత, రజ్వీన పాల్గొన్నారు.

స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం

కరీంనగర్ టౌన్, జూలై 31: గ్రామాల్లో స్వచ్ఛత ద్వారానే ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ అన్నారు. బుధవారం జరిగిన యునిసెఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పారిశుద్ధ్యం ప్రతినిత్యం చేసే ప్రక్రియ అని, దీనిని ఏ ఒక్క రోజూ నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. పరిశుభ్రత-పారిశుధ్యం కోసం పనిచేసే కార్మికుల రక్షణ, భద్రత, గౌరవం, ఆరోగ్యం విషయంలో తప్పకుండా శ్రద్ధ పెట్టాలని కార్యదర్శులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శులు మరింత అంకితభావంతో పనిచేసి ఉద్యోగ తృప్తి పొందాలని యూనిసెఫ్ రాష్ట్ర ప్రతినిధి ఫణీంద్రకుమార్ అన్నారు. అనంతరం పలు అంశాలపై కిషన్‌స్వామి, రమేశ్, ఫణీంద్ర, వేణు, రవీందర్, కల్యాణి పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

కరీంనగర్ టౌన్, జూలై 31: గంజాయి, మాదకద్రవ్యాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచివారితో స్నేహం చేసి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జి.జగన్మోహన్‌రావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఆర్ట్స్, కామర్స్)లో విద్యార్థులకు గంజాయి, మాదక ద్రవ్యాల వాడకంతో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా మంచి అలవాట్లతో ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఉత్తములుగా సమాజానికి సేవ చేసే విధంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.సత్యవర్ధన్‌రావు, ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ ఎస్ఐ రాబర్ట్, మహిళాశిశు సంక్షేమశాఖ అధికారి శాంత, జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, కలాశాల అధ్యాపకులు వి.రవీందర్‌రెడ్డి, బి.సంపత్, జి.జాన్సన్, రమణాచారి, శశిధర్ శర్మ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహాలు, విహారయాత్రలకు ఆర్టీసీ అద్దె బస్సులు

భగత్‌నగర్, జూలై 31: రానున్న శ్రావణమాసాన్ని పురస్కరించుకుని అద్దె ప్రాతిపదికన వివాహాలు, విహారయాత్రలకు ఆర్టీసీ బస్సులను అద్దె ప్రాతిపదికన ఇవ్వనున్నట్లు రీజినల్ మేనేజర్ ఎన్ సుచరిత ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ రీజియన్‌లోని 11 డిపోల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అద్దె ప్రాతిపదికన బస్సులు అవసరమైన వారు ఆయా డిపోల్లో సంప్రదించాలన్నారు. గోదావరిఖని 9959225922, హుస్నాబాద్ 9959225930, హుజూరాబాద్ 9959225924 కరీంనగర్-1 డిపో 9959225920, కరీంనగర్-2 9959225921, మంథని 9959225923, జగిత్యాల 9959225925, కోరుట్ల 9959225928, మెట్‌పల్లి 9959225927, సిరిసిల్ల 9959225929, వేములవాడ 9959225926 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. సురక్షితమైన, సుఖవంతమైన ప్రయాణమునకు 11 డిపోల పరిధిలో ముందస్తుగా బస్సులను బుక్ చేసుకోవాలని కోరారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య


పడిగెల శ్రీనివాస్

జగిత్యాలరూరల్, జూలై 31: జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన పడిగెల శ్రీనివాస్ (44) అనే రైతు అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాస్ తన ఆరెకరాల వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేస్తున్నాడు. ఇటీవల రూ. 20 లక్షలు అప్పుచేసి గేదెల ఫామ్ నడిపించి నష్టాలపాయ్యాడు. బుధవారం ఉదయం శ్రీనివాస్ తన పొలం వద్ద పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సధాకర్ తెలిపారు.

కొనసాగుతున్న శ్రీపాద ఎల్లంపల్లి ఎత్తిపోతలు

● నాలుగు మోటార్ల ద్వారా 12,600 క్యూసెక్కుల నీటి తరలింపు

పెద్దపల్లి, జూలై 31(ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లాలో గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. ఎగువ ప్రాంతం నుంచి 5,914 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. క్యాచ్‌మెంట్ ఏరియా నుంచి 1217 క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టు నుంచి 4,697 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 16.715 టీఎంసీల నీళ్ల ఉన్నాయి. మిడ్ మానేరుకు నంది పంప్‌హౌస్ ద్వారా 4 మోటార్ల ద్వారా 12,600 క్యూసెక్కుల నీటిని తరలించారు. ప్రాజెక్టులోకి వరద నీరు రాక పోవడంతో ఎత్తిపోతల్లో భాగంగా ఒక మోటార్‌ను నిలిపి వేశారు. ఇప్పటి వరకు సుమారు నాలుగు టీఎంసీల నీటిని మిడ్ మానేరుకు తరలించారు.

గాయత్రి పంప్ హౌస్ నుంచి...

రామడుగు : మండలంలోని లక్ష్మీపూర్ గాయత్రి పంప్ హౌస్ నుంచి శ్రీ రాజరాజేశ్వర మిడ్ మానేరు జలాశయానికి ఐదో రోజు కూడా నీటి విడుదల కొనసాగుతుంది. మూడు రోజులుగా ఐదు పంపుల ద్వారా నీటిని విడుదల చేసిన అధికారులు బుధవారం ఓ పంపును తగ్గించారు. ప్రస్తుతం నాలుగు పంపుల ద్వారా విడుదలను యదావిధిగా సాగిస్తున్నారు. 4 పంపుల ద్వారా 12,600 క్యూసెక్కుల నీరు వరద కాలువ ద్వారా ఎస్ఆర్ఆర్ మిడ్ మానేరు డ్యాంలోనికి తరలి వెళ్తున్నది. డెలివరీ పాయింట్ నుంచి గ్రావిటీ కెనాల్‌లోని 4 పంపులు ఒకేసారి విడుదల కావడంతో నీటి ప్రవాహం ఉప్పొంగుతూ ప్రవహిస్తోంది.గ్రావిటీ కెనాల్ నుంచి నీటి ప్రవాహం పరవళ్ల తొక్కుతూ వరదకాలువ ద్వారా మిడ్ మానేరుకు తరలిపోతోంది. నీటిని విడుదల కొనసాగిస్తుండగా అటు గ్రావిటీ కెనాల్ ఇటు వరద కాలువలలో నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తూ కనువిందు చేస్తోంది.


గాయత్రి పంప్‌హౌస్ నుంచి విడదలవుతున్న నీరు

మిడ్ మానేరుకు 14 వేల క్యూసెక్కులు...

బోయినపల్లి: మిడ్ మానేరు ప్రాజెక్టుకు 14,814 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 318 మీటర్లకు గాను 309.45 మీటర్లు, పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 27.50 టీఎంసీలకు 10.55 టీఎంసీల మేరకు నీటి నిల్వ ఉంది.

ఎస్సారెస్పీకి కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

జగిత్యాల, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ వరద నీరు పెరుగుతోంది. మంగళవారం వరద నీరు చేరుతుండడంతో ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో పాటు, బాబ్లీ గేట్లు ఎత్తివేయడంతో ఎస్సారెస్పీలోకి 8,278 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 90.323 సామర్థ్యానికి ప్రస్తుతం 36.075 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గత యేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 76.894 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాగా మిషన్ భగీరథ, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 664 క్యూసెక్కుల నీటిని వదిలారు. జూన్ 1వ తేది నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టులోకి 31.133 టీఎంసీల వరద నీరు వచ్చి చేరగా, 2.578 టీఎంసీల నీటిని వివిధ అవసరాల నిమిత్తం వ్యయం చేశారు.

జాలరికి చిక్కిన 30 కిలోల చేప


30కిలోల భారీ చేపతో జాలరి కూర పురుషోత్తం

కరీంనగర్ టౌన్, జూలై 31: కరీంనగర్ సమీపంలోని దిగువ మానేరు జలాశయం (ఎల్ఎండీ)లో బుధవారం జాలరి చేపలు పడుతుండగా 30 కిలోల భారీ చేప వలలో పడింది. కరీంనగర్ కట్టరాంపూర్‌కు చెందిన జాలరి కూర పురుషోత్తం ఎల్ఎండీలో చేపల వేటకు వెళ్లాడు. ఆయన వల వేయగా 30 కిలోల చేప (బొచ్చె) వలలో పడింది. దీనితో ఆయనతో పాటు అక్కడనున్న జాలర్లు, సందర్శకులు ఆ చేపను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎల్ఎండీ జలాశయంలో ఇంత పెద్ద చేప దొరకడం అరుదని పురుషోత్తం తెలిపారు. ఈ చేపను కిలో 110 రూపాయల చొప్పున 3,300 రూపాయలకు విక్రయించాడు.

దుర్శేడ్‌లో ఇద్దరికి డెంగ్యూ

కరీంనగర్ రూరల్, జూలై31: కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామంలో ఇటీవల రెండు డెంగ్యూ కేసులు నిర్ధారణ అయ్యాయి. గ్రామానికి చెందిన బుర్ర ప్రణయ్, వడ్లూరి లక్ష్మీకి మూడు రోజుల క్రితం జ్వరంతో బాధపడుతుండగా డెంగ్యూ పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ వచ్చింది. వెంటనే మండల అధికారులు గ్రామానికి చేరుకుని పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో పలు కాలనీల్లో జ్వర బాధితులను గుర్తించేందుకు సర్వే చేపట్టారు. గ్రామంలోని మురికి కాలువలను పరిశీలించారు. ఇళ్లల్లో నీరు నిలిచిన వాటిని గుర్తించి తొలగించారు. మండల పంచాయతీ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, కార్యదర్శి సంజీవరెడ్డి, ఆశా వర్కర్లు గ్రామంలో పర్యటించి డెంగ్యూ నివారణ చర్యలు చేపట్టారు.

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

గంభీరావుపేట, జూలై 31: గంభీరావుపేట మండలం ముచ్చర్ల తండాకు చెందిన భూక్య దేవదాస్ (45) అనే వ్యక్తి బుధవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని దేవదాస్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ రాంమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల ఇల్లు కట్టడం వల్ల దేవదాస్ అప్పుల పాలయ్యాడు. ఏడాది కిందట తన కొడుకు గల్ఫ్‌లో మృతి చెందాడు. మరోవైపు అప్పుల ఒత్తిళ్ల కావడంతో దేవదాస్ మానసికంగా కుంగిపోయాడు. జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాంమోహన్ తెలిపారు.

గిరిజన రైతు అత్మహత్యాయత్నం

వీర్నపల్లి, జూలై 31: వీర్నపల్లి మండలం బాబాయ్ చెరువు తండా గ్రామంలో బుధవారం రాత్రి గిరిజన రైతు పురుగుల మందు తాగి ఉత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికుల వివరాల ప్రకారం బాబాయ్ చెరువు తండాకు చెందిన అజ్మీరా రాజు అనే గిరిజన రైతు అటవీ భూముల్లో పంటను సాగు చేసేందుకు ట్రాక్టర్‌తో చదును చేస్తుండగా అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు. దీంతో గిరిజనరైతు అటవీ శాఖ బీట్ అధికారి కిరణ్ మధ్య వాగ్వాదం జరిగింది. తీవ్ర వాగ్వాదం చోటు చేసుకోవడంతో రాజు పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం ఎల్లా రెడ్డిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఫారెస్ట్ బీట్ అధికారి తనపై దాడిచేశాడంటూ అవేదన చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు రాజు తెలిపాడు. ఈ సంఘటనపై ఫారెస్ట్ సెక్షన్ అధికారి రంజిత్‌కుమార్‌ను వివరణ కోరగా అటవీ భూమిని సాగు చేస్తున్నాడనే సమాచారంతో ఘటన స్థలానికి వెళ్లిన బీట్ అధికారిపై గిరిజన రైతు రాజు దాడి చేసినట్లు పేర్కొన్నాడు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వీణవంక,జూలై31:మండలంలోని రెడ్డిపల్లి గ్రామ శివారులో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కోర్కల్ గ్రామ మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న టాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు. టాక్టర్ డ్రైవర్ అజారోద్దిన్ ఓనర్ వీరవేణి అంకుస్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐతెలిపారు.అక్రమ ఇసుక రవాణా చేస్తే కటిన చర్యలుంటాయన్నారు.

దేవాదాయ శాఖలో బదిలీలు

- ఏసి చంద్రశేఖర్ మెదక్‌కు బదిలీ - కొండగట్టు ఈఓగా రామకృష్ణారావు

కరీంనగర్ కల్చరల్, జూలై 31: దేవాదాయ శాఖలో భారీగా బదిలీలు చోటు చేసుకున్నాయి. దీర్ఘకాలంగా ఉన్న సిబ్బందిని, అధికారులను బదిలీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్ర కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి బదిలీల ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్‌గా, కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయ ఇంచార్జ్ ఈఓగా ఉన్న ఆకునూరి చంద్రశేఖర్ మెదక్ జిల్లా ఏసిగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎవరో ఒకరు సీనియర్ అధికారి అదనపు బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. కొండగట్టు ఆలయ ఈఓగా హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న ఎం రామకృష్ణారావు రానున్నారు. నిజామాబాద్ ఇంచార్జ్ ఏసీగా, కరీంనగర్ కార్యాలయంలో సూపరెండెంట్‌గా పనిచేస్తున్న నాయిని సుప్రియ స్థానంలో బాసర ఇంచార్జ్ ఈఓగా ఉన్న విజయరామారావు రెగ్యులర్ నిజామాబాద్ ఏసిగా వ్యవహరించనున్నారు. అలాగే పలువురు ఈఓలకు కూడా స్థాన చలనం జరిగింది. ఇటీవల గ్రేడ్-2 ప్రమోషన్ పొందిన నాగారపు శ్రీనివాస్ కరీంనగర్ జ్యోతినగర్ హనుమాన్ సంతోషిమాత ఆలయానికి బదిలీ అయ్యారు. ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి ఆలయంలో పనిచేస్తున్న గ్రేడ్-1 ఈఓ సుధాకర్‌ను కరీంనగర్ మార్కెట్‌రోడ్ వేంకటేశ్వరస్వామి ఆలయానికి బదిలీ చేశారు. సాయినగర్ విజయగణపతి సాయిబాబా దేవాలయంలో గ్రేడ్-2 ఈఓగా పనిచేస్తున్న ఎండపల్లి మారుతి గట్టుదుద్దెనపల్లి ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ ఈఓగా బదిలీ అయ్యారు. జ్యోతినగర్ హనుమాన్ సంతోషిమాత ఆలయంలో పనిచేస్తున్న గ్రేడ్-2 ఈఓ నాగుల అనిల్‌కుమార్ తిమ్మాపూర్ మండలం నల్లగొండ సీతారామ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈఓగా బాధ్యతలు చేపట్టనున్నారు. పెద్దపల్లి జిల్లా దేవునిపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గ్రేడ్-2 ఈఓ శంకరయ్య మంథని లక్ష్మీనారాయణ దేవాలయానికి బదిలీ అయ్యారు. జగిత్యాల రాజరాజేశ్వరస్వామి దేవాలయ ఈఓగా ఉన్న కాంతారెడ్డి స్థానంలో పి వామన్‌రావు బాధ్యతలు చేపట్టనున్నారు.

ముగ్గురు కోళ్ల దొంగల అరెస్టు

సుల్తానాబాద్, జూలై 31: జల్సాలకు అలవాటు పడి డబ్బుల కోసం విలువైన కోళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న యువకులను పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ముగ్గురు యువకులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో నాటు కోళ్లు, విలువైన పందెం కోళ్లను దొంగతనం చేయడం వృత్తిగా ఎంచుకున్నారు. సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన చీటి సతీష్‌రావు ఇంటివద్ద గల కోళ్ల ఫారం నుంచి ఇరవై కోళ్లను ఈ నెల 26న కారులో వచ్చి ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కోళ్లను ఎత్తుకెళ్లింది ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలోని బీసీ కాలనీకి చెందిన మేచర్ల ఏసుబాబు, వీర్లపాడు మండలం గోకరాజుపల్లి కాలనీకి చెందిన గ్యార విష్ణు, జమ్మాళం బీసీ కాలనీకి చెందిన మేచర్ల కిషోర్‌లుగా నిర్ధారించారు. కోళ్లను అమ్ముకునేందుకు కారులో వెళుతుండగా బుధవారం ఉదయం సుల్తానాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనాల తనిఖీలో పట్టుబడ్డారు. వీరి నుంచి 22 కోళ్లను స్వాధీనం చేసుకుని కారును సీజ్ చేశామని ఏసీపీ తెలిపారు. అరెస్టు అయిన వారిలో కిషోర్‌పై ఐదు కేసులు, విష్ణుపై రెండు కేసులు, మేచర్ల ఏసుబాబుపై ఏడు కేసులు ఆంధ్రప్రదేశ్‌లో నమోదై ఉన్నాయని వివరించారు. వీరు దొంగిలించే కోళ్ల ఒక్కొక్కటి యాభై వేల రూపాయల నుంచి మూడు లక్షల రూపాయల వరకు ఉంటుందని, అలాంటి కోళ్లను ఎత్తుకెళ్లి విక్రయించి సొమ్ము చేసుకుని జల్సా చేసుకుంటారన్నారు. దొంగలను పట్టుకున్న ఎస్ఐ నరేష్, ఏఎస్ఐ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, పీసీలు తిరుపతి నాయక్, రమేష్, రాజ్‌కుమార్‌లను ఏసీపీ అభినందించారు. సమావేశంలో సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రావణ్ కుమార్ తదితరులు ఉన్నారు.


సమావేశంలో అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ క్రిష్ణ

బైక్ పైనుంచి పడి ఒకరి మృతి

చొప్పదండి, జూలై 31: మండలంలోని వెదురుగట్టుకు చెందిన వ్యక్తి ప్రమాదవశాత్తు బైక్ పైనుంచి పడి మృతిచెందాడు. ఎస్ఐ అనూష తెలిపిన మేరకు.. వెదురుగట్టుకు చెందిన జిల్లా శంకరయ్య (52)ఆటో నడుపుకుంటూ వ్యవసాయం చేస్తుంటాడు. మంగళవారం పొలం వద్దకు వెళ్లి ఇంటికి తిరిగివస్తుండగా బైక్ అదుపు తప్పి శంకరయ్య కింద పడిపోయాడు. దీంతో ఆయనను చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శంకరయ్య మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బీజేపీ మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న జిల్లా శంకరయ్య మృతదేహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

అదనపు కట్నం కోసం వేధించిన భర్తకు జైలు

గంభీరావుపేట, జూలై 31: అదనపు కట్నం కోసం భార్యను వేధించిన భర్తకు ఏడాదిన్నర జైలు శిక్షతోపాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి సృజన తీర్పు వెల్లడించినట్టు ఎస్సై రాంమోహన్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకా రం.. కోనారావుపేట మండలం మల్కాపేట గ్రామానికి చెందిన కుంట నాగరాజుకు గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటకు చెందిన వసంతతో 2005లో వివాహం జరిగింది. కొంత కాలం వీరి కాపురం సజావుగా సాగింది. కొన్నేళ్లకు అదనపు కట్నం కోసం భర్త నాగరాజు వేధింపులకు గురిచేయగా 2009లో గంభీరావుపేట పోలీస్‌స్టేషన్‌లో వసంత ఫిర్యాదు చేసింది. పోలీస్‌లు నాగరాజుపై కేసు నమోదు చేసి, కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ యమగంటి సతీష్‌గౌడ్ వాదించారు. గంభీరావుపేట ఎస్సై, సీఎంఎస్ ఎస్సై రవీందర్‌నాయుడు, కోర్టు కానిస్టేబుల్ జనార్ధన్‌రెడ్డి ఏడుగురు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా నేరం రుజువైంది. దీంతో నిందితుడు నాగరాజుకు ఏడాదిన్నర జైలు శిక్షతోపాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ ప్రథమ న్యాయమూర్తి సృజన తీర్పు చెప్పినట్టు ఎస్సై వివరించారు.

బావిలో పడి వృద్ధురాలి మృతి

వీణవంక,జూలై31:మండలంలోని బొంతుపల్లి గ్రామనికి చెందిన పోలు సత్తమ్మ (84)బావిలో పడి మృతి చెందింది. పోలీసుల వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం బహిర్భుమికి వెళ్లి చాలాసేపు తిరిగి రాక పోవడంతో కుటుంబ సభ్యులు అనుమానంతో ఇంటి దగ్గరలోని బావిలో వెతకగా శవమై కనిపించినట్లు తెలిపారు.మా తల్లి మతిస్థిమితం సరిగా లేక బహిర్భుమికి వెళ్లగా ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్టు మృతురాలు కూమారుడు పోలు మల్లేష్ పిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

ఇసుక డంపులపై పోలీసుల దాడులు

మానకొండూర్, జూలై 31 : మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులపై పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో సుమారు 40 ట్రాక్టర్ల ఇసుకను స్వాధీనం చేసుకొని రెవెన్యూ, మైనింగ్ అధికారులకు అప్పగించినట్లు సీఐ సదన్‌కుమార్ తెలిపారు. దీంతో పాటు లింగాపూర్‌లోని మానేరు వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న టీఎస్ 02 యుసి 9929 ఇసుక ట్రాక్టర్‌ను మండలంలోని అన్నారం గ్రామంలో పట్టుకొని డ్రైవర్ అనిల్, యజమాని తాల్ల సంపత్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

మట్టి టిప్పర్ పట్టివేత

మానకొండూర్, జూలై 31 : మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామ శివారు నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్‌ను బుధవారం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ సదన్‌కుమార్ తెలిపారు. టిప్పర్ డ్రైవర్ నేర్నాల శ్యాం, యజమాని పిల్లి మల్లేశంపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ల బదిలీలు

కరీంనగర్ అర్బన్, జూలై 31: ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు సబ్ రిజిస్ట్రార్లు బదిలీ అయ్యారు. కోరుట్లలో విధులు నిర్వహిస్తున్న జ్యోతి ఐజీ కార్యాలయానికి, డీఐజీ కార్యాలయంలో పనిచేసే డి సుజాత జగిత్యాలకు బదిలీ అయ్యారు. డి అశోక్ ఆదిలాబాద్ నుంచి కోరుట్లకు బదిలీ అయ్యారు. జె షన్‌నాయక్ జగిత్యాల నుంచి భీమదేవరపల్లికి, ఎండీ మక్సూద్ అలీ హుజూరాబాద్ నుంచి ఆదిలాబాద్ ఆడిట్‌కు బదిలీ అయ్యారు. ఎం బాలకిషన్ లక్షెట్టిపేట నుంచి రామగుండం, అప్పారావు సుల్తానాబాద్ నుంచి ఆసిఫాబాద్‌కు బదిలీ అయ్యారు. బి ప్రియాంక మంథని నుంచి మంచిర్యాలకు, ఎల్ ఉమాదేవి కరీంనగర్ డిఐజీ కార్యాలయం నుంచి ఆడిట్‌కు, జె మనోహర్ కరీంనగర్ ఆడిట్ నుంచి చేర్యాలకు, ఎస్ రాజేష్ కరీంనగర్ రూరల్ నుంచి గజ్వేల్‌కు, జె పద్మ గంగాధర నుంచి ఐజీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఎస్‌పార్థసారథి సిరిసిల్ల నుంచి కరీంనగర్ డీఐజీ కార్యాలయానికి, సీహెచ్ సురేంద్రబాబు వేములవాడ నుంచి ఎల్లారెడ్డికి, ఆర్ వెంకటవీరస్వామి రామాయంపేట నుంచి సిరిసిల్లకు, ఎండీ ఇంతియాజ్ హుస్నాబాద్ నుంచి హుజూరాబాద్‌కు, అఫ్జల్‌నూర్‌ఖాన్ ఎల్లారెడ్డి నుంచి గంగాధరకు, ఎండీ అబ్దుల్ జబ్బర్ దోమకొండ నుంచి హుస్నాబాద్‌కు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఇసుక లారీల పట్టివేత

ఎల్లారెడ్డిపేట, జూలై 31: ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు లారీలను ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామ శివారులో పట్టుకున్నామని ఎస్సై రమాకాంత్ బుధవారం తెలిపారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం ఖాజీపూర్ వాగు నుంచి లారీలలో అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తుండగా పెద్దపల్లి, జగిత్యాల, కరీంనగర్ జిల్లాలోని పెద్దకాల్వల, బాబుపేట్, తారకరామానగర్ గ్రామాలకు చెందిన వాహన డ్రైవర్లు గుండవేని నాగేష్, దూల వెంక టేష్, పల్లపు కుమార్‌లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

బీమా చెక్కులు అందజేత

కరీంనగర్ క్రైం, జూలై 31: ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు ఇటీవల వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందగా వారి కుటుంబసభ్యులకు బుధవారం అడిషనల్ డీసీపీ(శాంతిభద్రతలు) ఏ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఉమ్మడి జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ నుంచి అందిన ఇన్సూరెన్సు చెక్కులను అందజేశారు. సిరిసిల్ల జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి, కామారెడ్డి జిలాలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌గౌడ్ కుటుంబానికి వేర్వేరుగా నాలుగు లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు.

FARNAZ

'మైనార్టీలకు నిరాశ కలిగించిన రాష్ట్ర బడ్జెట్'

కరీంనగర్ టౌన్, జూలై 31: రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు మైనార్టీలను నిరాశకు గురి చేశాయని తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేద మైనార్టీలను ఓటు బ్యాంకుగానే చూడకుండా మరో 2వేల కోట్లను కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర కోశాధికారి ఎండి షాదుల్లా, జిల్లా గౌరవ అధ్యక్షుడు మౌల హుస్సేన్, జిల్లా అధ్యక్షుడు ఎండి దావుద్ పాల్గొన్నారు.

'ఆరోపణలు అవాస్తవం'

కరీంనగర్ టౌన్, జూలై 31: నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ భవన నిర్మాణంలో భాగంగా రాక్ కటింగ్‌కు 80 లక్షల రూపాయల రికార్డు చేసి బిల్లులు చెల్లించినట్లు వస్తున్న ఆరోపణలు అవాస్తవమని నగరపాలక సంస్థ ఏఈ అబ్దుల్ గఫూర్ ఒక ప్రకటనలో తెలిపారు. లక్షా 99వేల 468 రూపాయల బిల్లును మాత్రమే రికార్డు చేసి కాంట్రాక్టర్‌కు చెల్లించినట్లు తెలిపారు. గతంలో చేసిన రికార్డులను పరిశీలించామని చెప్పారు. చెల్లింపులు చేసిన బిల్లుల్లో రాక్ కటింగ్‌కు లక్షా 99వేల 468 మాత్రమే ఉందని, ఎక్కువ బిల్లు రికార్డు చేశామనడం సరికాదని పేర్కొన్నారు.

'ఉత్తమ సేవలతోనే గుర్తింపు'

కరీంనగర్, జూలై31(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉత్తమ సేవలు అందించినప్పుడే అధికారులకు మంచి గుర్తింపు వస్తుందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్‌లోని ఓ హోటల్లో జరిగిన పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బండారు నరేందర్ పదవీ విరమణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సిపిఓ కొమురయ్య, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ నరేందర్ పాల్గొన్నారు.

●కరీంనగర్ కల్చరల్, జూలై 31: ఉత్తమ సేవలతోనే ఏ ఉద్యోగికైనా గుర్తింపు వస్తుందని, ఆ గుర్తింపు పదవీ విరమణ అనంతరం కూడా ఉంటుందని దేవాదాయ శాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమీషనర్ ఆకునూరి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కమాన్ వద్ద గల ఓ ఫంక్షన్ హాల్‌లో ఏసి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పావురపు ఉమ పదవీ విరమణ సన్మాన సభ జరిగింది. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమీషనర్ ఆకునూరి చంద్రశేఖర్, నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి ఏసి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏసి కార్యాలయ సూపరెండెంట్ నాయిని సుప్రియ పాల్గొన్నారు.

ఉద్యోగుల కృషి ఫలితంగానే నగర పాలక సంస్థకు పేరు

కరీంనగర్ టౌన్, జూలై 31: ఉద్యోగులు, కార్మికుల కృషి ఫలితంగానే నగర పాలక సంస్థకు మంచిపేరు వస్తుందని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. బుధవారం పదవీ విరమణ పొందిన పంపు ఆపరేటర్ ఎలగందుల కొమురయ్యను మేయర్ సునీల్‌రావు, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ హాజరై సత్కరించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ స్వరూపరాణి, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, రెవెన్యూ అధికారి ఆంజనేయులు, గణేశ్‌రెడ్డి, డీఈ అయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా రహదారుల నిర్మాణం

కరీంనగర్ రూరల్, జూలై31: కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామ పరిధిలోని పలు కాలనీల్లో రోడ్లు సగం వరకే పూర్తి చేసి విడిచి పెట్టడంతో కంకరణ తేలి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రజ్వీచమన్ కాలనీలో రహదారి నిర్మాణం కోసం కంకర పోసి వదిలిపెట్టారు. 8నెలలుగా పట్టించుకోక పోవడంతో ఆప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రహదారి సమస్యపై బుధవారం కాలనీకి చెందిన సయ్యద్ ముజఫర్‌తో పాటు కాలనీ వాసులు మూడోసారి ఫిర్యాదు చేశారు. బుధవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌ని కలిసి సమస్యను విన్నవించి వినతిపత్రం ఇచ్చారు.

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలి



నరసింహరెడ్డి, లచ్చయ్యలను సన్మానిస్తున్న నాయకులు

సుభాష్‌నగర్, జూలై 31: విధి నిర్వహణలో అందించే సేవలతోనే గుర్తింపు లభిస్తుందని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్ అన్నారు. బుదవారం నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూల్గుంటి నర్సింహరెడ్డి, జక్కుల లచ్చయ్య పదవీ విరమణ సందర్భంగా వారిని సంఘం జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొండూరి గంగాధర్, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, అర్బన్ అధ్యక్షుడు సర్దార్ హర్మిందర్‌సింగ్, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భరద్వాజ్, గుంటుక బిక్షపతి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నగర అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి శంకరయ్య, కుమారస్వామి, సాంబయ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి

- హుజూరాబాద్ టౌన్ సీఐ బొల్లం రమేష్



హుజూరాబాద్‌లో మాట్లాడుతున్న సీఐ రమేష్

హుజూరాబాద్, జూలై 31:విద్యార్థినులు పరిచయం లేని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని హుజూరాబాద్ టౌన్ సీఐ బొల్లం రమేష్ అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో బాలికలపై హత్యాచారాలు, అక్రమ రవాణాపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినులకు అవగాహన లేకపోవడంతో అనేక హత్యాచారాలకు గురవుతున్నార న్నారు. పోలీస్‌శాఖ ఆపరేషన్ స్మైల్ ప్రోగ్రాం ప్రవేశపెట్టిందన్నారు. విద్యార్థినులకు చదువుతో పాటు చట్టాలపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం 360మంది విద్యార్థినులకు సురక్షిత గ్రామజ్యోతి అనే పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాగమణి, ఆలేటి సుధాకర్, ఎం రాధిక తదితరులు పాల్గొన్నారు.

కోనోకార్పస్ మొక్కలు తొలగించాలి

హుజూరాబాద్, జూలై 31: హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలో జమ్మికుంట, కరీంనగర్, వరంగల్, సైదాపూర్ రోడ్‌లోని డివైడర్ మధ్యలో నాటిన కోనో కార్పస్, ఏడాకుల చెట్లను తొలగించాలని విద్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్, జీకే రైతు మిత్ర సమన్వ సమితి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోనో కార్పస్ మొక్కల వలన శ్వాసకోశ వ్యాధులు సంభవిస్తున్నాయన్నారు. ఏడాకుల చెట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీరభద్రరావు, జనార్ధన్, స్వామిరెడ్డి, మనోజ్, స్వామి, జ్యోతిరాణి, సంపత్‌రెడ్డి, రాజిరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ



హుజూరాబాద్‌లో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూరాబాద్, జూలై 31: హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు ఆధ్వర్యంలో బుధవారం హలో మాల-చలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ నెల 7,8,9వ తేదీల్లో ఢిల్లీలో జరిగే మాల మహానాడు సామాజిక చైతన్య దీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ దీక్షలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కె శంకర్, స్వామి, అంజయ్య, వెంకన్న, బాబు, లక్ష్మి, స్వామి, పుష్పలత, సునీత, మమత, బాబు, కిష్టయ్య, శ్రీను, నర్సింగ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

'మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మవిశ్వాసం'



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఒలింపిక్ సంఘం కార్యదర్శి జనార్దన్‌రెడ్డి

కరీంనగర్ స్పోర్ట్స్, జూలై31: విద్యార్థుల ఆత్మ విశ్వాసానికి మార్షల్ ఆర్ట్స్, కుంగ్ ఫూ, కరాటే క్రీడలు ఎంతగానో దోహద పడుతాయని తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ సంఘ సభ్యుడు, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి అన్నారు. ఇంటర్నేషనల్ శావోలిన్, కుంగ్ ఫూ, బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కరీంనగర్ ఆధ్వర్యంలో ఆగష్టు 25న కరీంనగర్ లో నిర్వహించనున్న రెండవ రాష్ట్ర స్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీల వాల్‌పోస్టర్‌ను ఆయన బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. కరీంనగర్ మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు, అంతర్జాతీయ, జాతీయ స్థాయిల్లో దేశం గర్వపడేలా పతకాలు సాధించారన్నారు. వాగ్దేవి డిగ్రీ పీజీ కళాశాల అధినేత గోవింద వరంకృష్ణ మాట్లాడుతూ కళాశాలలో రెండోసారి పోటీలను అట్టహాసంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. కళాశాలలో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

కళాశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించే వారు చాలా మంది ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షుడు, చార్టట్ అకౌండెంట్ నిరంజనాచారి, పోటీల కన్వీనర్ ఎలగందుల శ్రీనివాస్, కుంగ్ ఫూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంద్రాల లింగమూర్తి, ఉపాధ్యక్షుడు సిహెచ్ రాజేందర్, కొడూరి శేఖర్, సిలివేరి మహేందర్, జగన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సన్మానం

కరీంనగర్ లీగల్, జూలై 31: ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, కరీంనగర్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వింజమూరు వెంకటేశ్వర్లకు రంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలీ అయిన సందర్భంగా ఆయనకు ఉమ్మడి జిల్లాలోని ప్రాసిక్యూటర్లు సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు లక్ష్మీప్రసాద్, శరత్, నర్సింగరావు, జంగిలి మల్లికార్జున్, తుమికి పవన్‌కుమార్, ఆరెల్లి రాములు, జూలురు శ్రీరాములు, గౌరు రాజిరెడ్డి, గడ్డం లక్ష్మన్, కాసారం మల్లేశం, పెంట శ్రీనివాస్, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు హరిశంకర్‌రావు, రమణారావు, పాల్గొన్నారు.

●జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.వెంకటేశ్వర్లు రంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలి కావడంతో ఆయన స్థానంలో సిరిసిల్ల కోర్టు అడిషనల్ పిపి లక్ష్మీప్రసాద్ ఉమ్మడి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఇంచార్జిగా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కరీంనగర్ మొదటి అదనపు జిల్లా కోర్టు పీపీగా బాధ్యతలు నిర్వహించనున్నారు. హుజూరాబాద్ సబ్ కోర్టు పిపి శరత్ జిల్లా కోర్టు ఇన్‌చార్జి పిపిగా నియామకం అయ్యారు.

'సిద్దార్థ'లో స్కూల్ లీడర్ల ప్రమాణ స్వీకారం

కరీంనగర్ టౌన్, జూలై 31: నగరంలోని సిద్ధార్థ విద్యాసంస్థల్లో బుధవారం స్కూల్ లీడర్స్ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐవిఐ చైర్మన్ మహేశ్ హాజరుకాగా, పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్‌రెడ్డి ఆయనతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్కూల్ లీడర్స్‌గా ఎంపికైన హెడ్‌బాయ్, హెడ్ గర్ల్స్, స్పోర్ట్స్ బాయ్, స్పోర్ట్స్ గర్ల్ విద్యార్థులు ప్రమాణ స్వీకారం చేశారు.

వైభవంగా బోనాల పండుగ

కరీంనగర్ రూరల్, జూలై31: కరీంనగర్ మండలంలోని నగునూర్ గ్రామంలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా గురుకుల కళాశాలలో ప్రిన్సిపల్ డా.జి.సుజాత ఆధ్వర్యంలో బుధవారం బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు బోనాలను ఎత్తుకుని ర్యాలీగా వెళ్లి అమ్మవారులకు మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎస్ సుష్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

రజకుల సమస్యల సాధనకు సంఘటిత ఉద్యమాలు

కరీంనగర్ టౌన్, జూలై 31: రజకుల సమస్యల సాధనకు సంఘటిత ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరముందని తెలంగాణ రజక సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ రజక అన్నారు. బుధవారం నగరంలోని సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ ఎన్నికలను నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా పూసాల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా రాచకొండ నరేశ్, కార్యదర్శిగా మునిగంటి అశ్విన్, ఉపాధ్యక్షులుగా తడిగప్పుల శ్రీపాల్, గుండేటి రాజు, పొన్నాల శ్రీనివాస్, నేరెళ్ళ లక్ష్మన్, ఆర్గనైజర్లుగా వెదిర వెంకటేశ్, సుందరగిరి చంద్రయ్య, బూత్కూరు శంకర్ ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా పుల్లంగుల శ్రీనివాస్, పెండ్యాల మధూకర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

హాకీలో అల్ఫోర్స్ విద్యార్థి ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న అల్ఫోర్స్ చైర్మన్ డాక్టర్ నరేందర్‌రెడ్డి

భగత్‌నగర్, జూలై 31: జాతీయ స్థాయి హాకి పోటీలకు అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాల విద్యార్థి టి శశాంక్ ఎంపికయ్యాడు. బుధవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శశాంక్‌ను అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వినరేందర్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాకికి ప్రపంచ విశ్వ విఖ్యాత క్రీడగాగుర్తింపు ఉందన్నారు. భారత దేశంలో సర్ మేజర్ ధ్యాన్‌చంద్ హాకి క్రీడకు గుర్తింపు తీసుకువచ్చారన్నారు. హాకీక్రీడ ద్వారా శరీరం సమతుల్యతతో ఉంటుందన్నారు. క్రీడ ఆడే శక్తి సామర్థ్యాలు పెరుగుతాయన్నారు. విద్యార్థులకు ప్రాథమికస్థాయి నుండే నిష్ణాతులైన శిక్షకులతో శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ నెల 16నుండి 20వ తేదీవరకు కేరళలోని కొల్లం ప్రాంతంలో నిర్వహించనటువంటి జూనియర్ హాకి పోటీలలో శశాంక్ ప్రతిభ చాటి కాంస్య పతకాన్ని సాధించడం అభినందనీయమన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వహించండి

కరీంనగర్ టౌన్, జూలై 31: బాధ్యతాయుతంగా విధులు నిర్వ హిస్తూ నగర ప్రజల మన్ననలను చూరగొనాలని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు మున్సిపల్ అధికారులు, ఉద్యోగులకు సూచించారు. ఇటీవల జరిగిన రాష్ట్రవ్యాప్త ఉద్యోగుల బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేసి ఇతర మున్సిపాలిటీలకు కొంత మంది అధికారులు, ఉద్యోగులు బదిలీపై వెళ్ళగా వారి స్థానంలో వివిధ మున్సిపాలిటీల నుంచి మరికొంత మంది అధికారులు, ఉద్యోగులు ఇక్కడికి బదిలీపై వచ్చారు. బుధవారం విధుల్లో జగిత్యాల మున్సిపల్ నుంచి బదిలీపై వచ్చిన టీపీఎస్ తేజస్విని, హైదరా బాద్ నుంచి వచ్చిన టీపీబీవో వేణు మేయర్ సునీల్ రావును మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఈసందర్భంగా మేయర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బుధవారం విధుల్లో చేరిన సీనియర్ అసిస్టెంట్ పి.రవీందర్, వార్డు ఆఫీసర్ భూలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ఎస్.సుకుమార్, రెవెన్యూ అధికారి పి.గణేశ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పి.కిష్టయ్య, భూమానంద, సంపత్‌రావు, శ్యామ్ కుమార్, ఆఫీస్ సబార్డినేట్లు తిరుపతి, కటకం అభిలాష్‌లు కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్, మేయర్ సునీల్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న సారథి కళాకారులు

గణేశ్‌నగర్, జూలై 31: సాంస్కృతిక సారథి కళాకారులకు కాంగ్రేస్ ప్రభుత్వం జీతాలు పెంచడంతో హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ చౌక్‌లో బుధవారం కళాకారులు సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన 583 మంది కళాకారులను గత ప్రభుత్వం గుర్తించి ఉద్యోగాలు ఇచ్చి వారికి సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ 24,514 నుండి రూ.31,868 కి పెంచుతు అండగా నిలిచారని పేర్కొన్నారు. తమ బతుకుల్లో వెలుగులు నింపిన రేవంత్ సర్కారుకు జీవితాంతం రుణపడి ఉంటామని సారథి కళాకారులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో కళాకారులు దుర్గం మురళి గౌడ్, కైరి తిరుపతి గౌడ్, పొద్దు పొడుపు శంకర్, గొల్లపల్లి శ్రీకాంత్ చారి, పుల్ల శ్రవణ్, వొళ్ళాల వాణి, కంసాని ఉదయ, పంతంగి అర్చన, గసిగంటి సంధ్య, చిలుముల రాధ, మిట్ట సౌమ్య, స్నేహలత పాల్గొన్నారు.

జీపీ పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి



చిగురుమామిడిలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్‌లు

చిగురుమామిడి, జూలై 31: గ్రామపంచాయతీ అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని లేని యెడల ఈ నెల 2న హైద్రాబాద్‌లోని సెక్రటేరియట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తాజా మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జక్కుల రవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాజీ సర్పంచ్‌లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. మండలంలో 2.36కోట్ల గ్రామపంచాయతీలకు చేసిన అభివృద్ధి పెండింగ్ బిల్లులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఒత్తిడి మేరకు అప్పులు తీసుకొచ్చి అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. బిల్లులు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అప్పులు పేరుకుపోయి మాజీ సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 17 గ్రామాలకు చెందిన రూ. 2.36కోట్లు పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కోరారు. లేని యెడల సెక్రటేరియట్ కార్యాలయాన్ని వేలాది మందితో ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో భాశం మధుసూదన్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్‌లు బెజ్జంకి లక్ష్మణ్, సన్నీల్ల వెంకటేశం, గోలి బాపురెడ్డి, బోయిని శ్రీనివాస్ తదితరులున్నారు.

డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

చొప్పదండి, జూలై31: చొప్పదండి అర్నకొండలలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని బీజేపీ కిసాన్‌మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం అర్నకొండ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వలన చొప్పదండి అర్నకొండలలో డబుల్ బెడ్ రూముల నిర్మాణం పూర్తి కాలేదన్నారు. చొప్పదండిలో 169 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయిందన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తక్షణమే స్పందించి అర్నకొండలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను చొప్పదండిలో నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణాలను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, జిల్లా కార్యదర్శి చెవురి సత్యనారాయణ, నాయకులు మొగిలి సారయ్య, గొల్ల గట్టయ్య, చిల్లా శ్రావణ, బైరగోని కిట్టు గౌడ్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతర పోరాటం

గంగాధర, జూలై 31: ప్రజాసమస్యల పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల హక్కుల సాధనకై కృషి చేస్తానని ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు నగునూరి శేఖర్ అన్నారు. బుధవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సభ్యత్వ నమోదు కార్యక్రమం గంగాధరలో చేపట్టగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడేది కేవలం టీయూడ బ్ల్యూజే (ఐజేయూ) మాత్రమేనన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణం, హెల్త్‌కార్డులు, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గండ్ల శ్రీనివాస్, ఎలగందుల రవీందర్, మండల ప్రెస్‌క్లబ్ సభ్యులు చిందం రాజమౌళి, జారతి రాజిరెడ్డి, జనగాం గోపాల్‌రెడ్డి, ముచ్చె రవి, మంద వేణుగోపాల్, రాజేశం, నర్సయ్య, సాగర్, మల్లేశం, హరికిషన్,తిరుపతి రవీందర్ పలువురు సభ్యులు పాల్గొన్నారు.

రామడుగులో..

రామడుగు : జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావాలంటే జర్నలిస్టుల మధ్య ఐక్యత అవసరమని ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే ఐజేయూ ఆత్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జర్నలిజం ఎంతో పవిత్రమైన వృత్తి అని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను సమాజం దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకరావాల్సిన బాధ్యత ఉందన్నారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటే గుర్తింపు ఉంటుందన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాండ్ల శ్రీనివాస్, ఎలగందుల రవీందర్, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గోలే రామస్వామి, పంజాల వెంకటేష్, జర్నలిస్టులు ఉన్నారు.

వేతనాలు అందక సంచార పశు వైద్య సిబ్బంది ఇబ్బందులు



సంచార పశువైద్య సిబ్బంది

మానకొండూర్, జూలై 31: సంచార పశు వైద్యశాల సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో 2017 లో సంచార పశు వైద్య సేవలు ప్రారంభమయ్యాయి. ప్రతి నియోజకవర్గానికి ఈఎంఆర్ఐ కింద ఒక వాహనాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఏ గ్రామంలోనైనా పశువులు అనారోగ్యానికి గురైతే అక్కడికి వెళ్లి వైద్యం అందిస్తారు. మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో తమ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వైద్య సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా 2017 నుంచి ఇప్పటి వరకు జీతాలు పెరగకపోవడమే కాకుండా ఇంక్రిమెంట్లు పెంచలేదని వాపోయారు. సీఎం రేవంత్‌రెడ్డి మూడు నెలల జీతాలు విడుదల చేసి ఇంక్రిమెంట్లు పెంచాలని వైద్య సిబ్బంది కెప్టెన్ మతిన్, డాక్టర్ అనూష, క్యారెట్ రోషిని, హెల్పర్ రాజేందర్ కోరుతున్నారు.

8 మంది ఎస్ఐల బదిలీ

కరీంనగర్ క్రైం, జూలై 31: కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 8మంది ఎస్ఐలు బదిలీ అయ్యారు. పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ ఒకటో ఠాణా ఎస్ఐ కె.రవిని శంకరపట్నంకు బదిలీ చేయగా అక్కడ ఎస్ఐ పి లక్ష్మారెడ్డిని కరీంనగర్ టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ చేశారు. కరీంనగర్ రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్రాజంను కరీంనగర్ ఒకటో ఠాణాకు, కమిషనరేట్ స్పెషల్‌బ్రాంచి ఎస్ఐ ఏ.లక్ష్మారెడ్డిని కరీంనగర్ రూరల్ ఎస్ఐగా, కరీంనగర్ వెకన్సీ రిజర్వు(వీఆర్)లో ఉన్న ఎస్ఐ ఎం.నాగరాజును కరీంనగర్ సీసీఎస్ ఎస్‌గా, కరీంనగర్ పోలీస్ కంట్రోల్‌రూం(పీసీఆర్) ఎస్ఐ సయ్యద్ అన్వర్‌ను కరీంనగర్ సిటీ పోలీస్ శిక్షణ కేంద్రం(సీటీసీ)కి, సీటీసీలో పనిచేస్తున్న ఎస్ఐ శ్రీనివాసరావును కరీంనగర్ మూడో ఠాణా ఎస్ఐగా, వీఆర్‌లో ఉన్న ఎస్ఐ భాస్కర్‌రెడ్డిని పీసీఆర్‌కు బదిలీ చేశారు.

గంజాయి పట్టివేత

కరీంనగర్ క్రైం, జూలై 31: నగరంలోని పద్మనగర్ బైపాస్‌రోడ్డులో టూ టౌన్ పోలీసులు 250 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు. పెట్రోలింగ్ సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి పట్టుబడిందని సీఐ విజయ్‌కుమార్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గణేశ్‌నగర్ జూలై31: నగరంలో విద్యుత్ మరమ్మతులో భాగంగా గురువారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ టు ఏడీఈ సుధీర్ కుమార్ తెలిపారు. అంబేద్కర్ స్టేడియం కవర్ చేయబడిన ప్రాంతం, భగత్‌సింగ్ స్టాట్యూ సమీపంలో, ఎల్ఐసీ భవనం ప్రాంతం, తిరుమలనగర్, హనుమాన్ నగర్, గణేష్‌నగర్, ధోబివాడా ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నలుగురు ఏఎస్ఐలకు సన్మానం

కరీంనగర్ క్రైం, జూలై 31 : పదవీ విరమణ పొందిన నలుగురు ఏఎస్ఐలకు కమిషనరేట్ కేంద్రంలో పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. ఏఎస్ఐలు మహమ్మద్ వహీద్‌పాషా, సయ్యద్ అబ్దుల్ ముకీద్, మహమ్మద్ షబ్బీర్, ఎస్.రవీందర్‌కుమార్ బుధవారం పదవీ విరమణ పొందారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, రిజర్వు ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్(అడ్మిన్), రిజర్వు ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి (వెల్ఫేర్), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ఐ మామిడి సురేందర్ పాల్గొన్నారు.

ఎస్‌యూ సూపరింటెండెంట్‌కు సన్మానం

గణేశ్‌నగర్, జూలై 31: శాతవాహన యూనివర్సిటీలో పరిపాలన విభాగం సూపరింటెండెంట్ హరికిషన్ పదవీ విరమణ సందర్భంగా ఆయనను ఎస్‌యూ సిబ్బంది బుధవారం సన్మానించారు. విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో హరికిషన్ చేసిన సేవలు కొనియాడారు. హరికిషన్‌ను విశ్వవిద్యాలయం ఇంచార్జి ఉపకులపతి కే. సురేంద్ర మోహన్ అభినందించారు.

కెపాసిటర్ వినియోగంతో విద్యుత్ ఆదా

గంగాధర, జూలై 31: విద్యుత్ కెపాసిటర్ వినియోగంతో రైతులకు విద్యుత్ సమస్యలు తొలగి నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ అన్నారు. బుధవారం ఉత్తరవిద్యుత్ పంపిణీ సంస్థ ఆచంపల్లి ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీఈటీ విజేందర్‌రెడ్డి, డీఈ రూరల్ తిరుపతి, ఏడీఈ సత్యనారాయణ ఉన్నారు.

పదవీ విరమణ

హుజూరాబాద్, జూలై 31: హుజూరాబాద్ ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న దళిత సంఘం నాయకుడు వేల్పుల ప్రభాకర్ పదవీవిరమణ కార్యక్రమం బుధవారం డిపోలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు శాలువాలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు.

నేత్రదానంతో ఇద్దరికి చూపు

జమ్మికుంట, జూలై31: జమ్మికుంట పట్టణంలోని దోమకుంట్ల వెంకట్రాజం (67) అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించారు. సదాశయ ఫౌండేషన్ జమ్మికుంట ప్రతినిధి గర్రెపల్లి వెంకటేశ్వర్లు నేత్రదానంపై అవగాహన కల్పించారు. సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో వరంగల్ ఎల్‌వీపీ టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్రసేకరణ చేసి హైద్రాబాద్ ఐవిపి ఐబ్యాంక్‌కు పంపించారు. కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ సభ్యులు అభినందించారు.

కేశవపట్నం ఎస్ఐగా రవి

శంకరపట్నం, జూలై 31: కేశవపట్నం ఎస్ఐగా కె రవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్క పనిచేసిన పాకాల లక్ష్మారెడ్డి కరీంనగర్ టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ అయ్యారు. కరీంనగర్ వన్‌టౌన్‌లో ఎస్ఐగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రవిని బదిలీపై కేశవపట్నంలో విధుల్లో చేరారు.

బ్రిడ్జికి మరమ్మతులు

రామడుగు, జూలై 31 : మండలంలోని వెలిచాల గ్రామ పరిధి నుంచి కొత్తపల్లికి వెళ్లే బ్రిడ్జి కుంగిపోయి ప్రమాదకరంగా మారడంతో ప్రయాణికుల రాకపోకల దృష్ట్యా రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, మాజీ రైతుబంధు సమితి సభ్యులు వీర్ల సంజీవరావు, ఉపసర్పంచ్ పూదరి వెంకటేష్ ఉన్నారు.

ఘనంగా బోనాలు

రామడుగు,జూలై31: మండలంలోని రుద్రారం గ్రామంలో గీతాంజలి మోడల్ స్కూల్‌లో బుధవారం బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల పోతరాజులు, అమ్మవారి వేషాలతో ఆకట్టుకున్నారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం

ఇల్లందకుంట, జూలై 31: మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కొండాల్‌రెడ్డి బదిలీపై వెళ్లగా బుధవారం గ్రామస్తులు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మాజీ సర్పంచ్ మొగిలి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

● సంక్షిప్త సమాచారం..

●సుభాష్‌నగర్: దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతలు దేవులపల్లి వెంకటేశ్వర్‌రావు, తరిమెల నాగిరెడ్డిల ఆశయ సాధనకు కృషి చేయాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర కార్యదర్శి గన్నెబోయిన వెంకటాద్రి అన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో యూసీసీఆర్ఐఎంఎల్ జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో వెంకటేశ్వర్‌రావు, నాగిరెడ్డిల సంస్మరణ సభను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు నవీన్, తాటిపాముల శ్రీనివాస్, రాజమల్లు పాల్గొన్నారు.

●భగత్‌నగర్: కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేసినందుకు బుధవారం సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు ఉప్పు తిరుపతి, పూర్తి మల్లారెడ్డి, వైద తిరుపతి, గోలి రాజు, రాచమల్ల తిరుపతి, కోల ప్రభాకర్, పోల్ దాసరి భూమయ్య, మాసగోని తిరుపతి, పూర్తి సత్యం, కొమ్ము శ్రీశైలం తదితరులుపాల్గొన్నారు.